www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

మంగళవారం 8, ఏప్రిల్ 2025 పేజీలు: 04



## వల్మిడి బాధితులకు పరామర్శ..

# ఆర్థికసాయం అందజేసిన ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి



పాలకుర్తి, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి సైదులు)-ఏప్రిల్ 07:

వల్మిడి శ్రీ సీతారాముల వారి కళ్యాణోమహోత్సవంలో టెంట్ కూలి ప్రమాదానికి గురైన బాధితులను పరామర్శించి, ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి. పాలకుర్తి మండలంలోని వెల్మిడి గ్రామంలో శ్రీ సీతారాముల వారి కళ్యాణోమహోత్సవం వేడుకలు పెద్ద ఎత్తున జరుగుతున్న సమయంలో, వడగాలి బీబత్సం కారణంగా గుడి ప్రాంగణంలో వేసిన టెంట్ కూలడంతో పలువురికి గాయాలపాలయ్యారు. ఈ గటన గురించి తెలుసుకున్న వెంటనే, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి వెంటనే బాధితుల ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆమె కుటుంబాలతో కలిసి బాధితులకు సరైన వైద్య సేవలు అందించాలని, అలాగే ప్రభుత్వం నుంచి మరిన్ని సహాయ చర్యలు తీసుకోవాలని అధికారులు, సంబంధిత ప్రతినిధులతో మాట్లాడారు.






# రైతులను రాజు చేయడమే కాంగ్రెస్ లక్ష్యం

## పాలకుర్తి ఎమ్మెల్యే హనుమాండ్ల యశస్వినీరెడ్డి

- రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి
- సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి
- సన్న రకం వడ్లకు క్వింటాకు 500 రూపాయలు బోనస్ ఇస్తున్నాం..
- రైతులు అందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది

2





# 'మన ఊరు-మన పాఠశాల'ను మనమే బాగు చేసుకోవాలి

3 లో







# రైతులను రాజును చేయడమే లక్ష్యం

**పాలకుర్తి, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి సైదులు)–ఏప్రిల్ 07:**

ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని, సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి, సన్న రకం వడ్లకు 500 రూపాయలు బోనస్ ఇస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. సోమవారం పాలకుర్తి నియోజకవర్గంలో వివిధ మండలంలోని లక్ష్మీనారాయణ పురం గ్రామం, పెద్దవంగర మండలం, గ్రామ ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగానికి అన్ని విధాల అండగా ఉంటుందన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు. ప్రభుత్వ ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు గరిష్ట మద్దతు ధర లభిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగం అభివృద్ధి, రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని అన్నారు. రైతులు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, అన్నదాతలు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ధాన్యం కొనుగోలుతో పాటుగా, సన్న వడ్లకు 500 బోనస్ కూడా ఇస్తుందని, రైతును రాజును చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. తమది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని స్పష్టం చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలన్నింటిని 100% అమలు చేసి తీరుతామన్నారు. రాజీవ్ యువ వికాసం దరఖాస్తు గడువు ఈనెల 14 వరకు పెంచామని, అర్హులైన యువత తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.






రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఉచిత సన్న బియ్యం పంపిణీ పథకం దేశ ఉచిత సన్న బియ్యం పంపిణీ పథకం దేశ చరిత్రలోనే నిలిచిపోతుందన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ వీరగంటి మహేందర్, ఎంపీడీవో వేణుమాధవ్, వ్యవసాయాధికారి గుగులోత్ స్వామి నాయక్, ఏపీఎం రమణాచారి, తొర్రూరు ఏఎంసీ చైర్మన్ తిరుపతి రెడ్డి, మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, సీనియర్ నాయకులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, జాటోత్ నెహ్రూ నాయక్, హమ్యా నాయక్, విజయ్ పాల్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు బానోత్ గోపాల్ నాయక్, ముత్యాల పూర్ణచందర్, ప్రధాన కార్యదర్శి పొడిశెట్టి సైదులు గౌడ్, గద్దల ఉప్పలయ్య, దాసరి శ్రీనివాస్, సీతారాం నాయక్, అనపురం శ్రీనివాస్ గౌడ్, రాజు, సోమన్న, రాజేష్ నాయక్, సంపత్, దేవేంద్ర, మంజుల, సీసీ సుధాకర్, వీవోఏలు రఘుపతి, వసంత, మణేమ్మ, కమిటీ సభ్యులు రజీయ, స్వాతి, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.



# భద్రాద్రి రాములోరికి వైభవంగా రామయ్య పట్టాభిషేకం

**హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)–ఏప్రిల్ 7:**

భద్రాచలంలో శ్రీరాముల వారి మహాపట్టాభిషేకం అంగరంగ వైభవంగా జరిగింది. మిథిలా కళ్యాణ మండపంలో సీతరామచంద్రుడికి అర్చకులు పట్టాభిషేకం నిర్వహించారు. ఆదివారం భద్రాచాలంలో శ్రీసీతారాముల కళ్యాణం అత్యంగ కన్నులపండుగా జరిగింది. ప్రతీఏటా స్వాముల వారి కళ్యాణం అనంతరం మహాపట్టాభిషేకాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ హాజరయ్యారు. శ్రీ రామ మహా పట్టాభిషేకంలో రాముల వారికి పట్టు వస్త్రాలను గవర్నర్ సమర్పించారు. పట్టాభిషేకంలో భాగంగా రాములవారికి పాదుకలను సమర్పించారు అర్చకులు. రాజదండం, రాజ ముద్రిక, రాజ ఖడ్గం, ఛత్రం, చామరలు, రామదాసు పచ్చల పతకాన్ని శ్రీరాముడికి అలంకరించారు. ఆపై ఆ రామయ్యకు కిరీటం ధరించారు. ఆ తరువాత వివిధ నదుల తీర్థాలతో సీతారమాచంద్రయ్య భగవనాడుకి అభిషేకం క్రతువును నిర్వహించారు అర్చకులు. మహా పట్టాభిషేక మహొత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఆ రామయ్య పట్టాభిషేకాన్ని వీక్షించి పునీతులయ్యారు. రాత్రికి రథోత్సవం నిర్వహించనున్నారు. ఈ మహొత్సవంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో పాటు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కూడా పాల్గొన్నారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో శ్రీరామనవమి మహా పట్టాభిషేకం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఈ సంవత్సరం రాష్ట్రం, దేశం పాడి పంటలతో సుసంపన్నంగా ఉండాలని కోదండ రాముడుని వేడుకున్నానని తెలిపారు. రాముల వారి కళ్యాణం పట్టాభిషేకం ఘనంగా నిర్వహించిన అధికారులకు, విచ్చేసిన భక్తులకు, మీడియా ప్రతినిధులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కాగా.. రాముల వారి పట్టాభిషేక మహొత్సవంలో పాల్గొనేందుకు సోమవారం ఉదయం సారపాకకు చేరుకున్న గవర్నర్‌కు హెలిప్యాడ్ వద్ద మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వాగతం పలికారు. ఆపై మిథిలా కళ్యాణ మండపానికి చేరుకున్న గవర్నర్‌కు ఆలయ మ ర్యాదలతో అర్చకులు, మంత్రి తుమ్మల స్వాగతం పలికారు.



# సంక్షేమ పథకాలు పేద ప్రజల జీవితాల్లో వెలుగులు

## పేదవాడి ఆకలి తీర్చేందుకు ప్రభుత్వం సంకల్పం ఎమ్మెల్యే మురళి నాయక్



**మహబూబాద్ ఫోకస్ న్యూస్ ఏప్రిల్ 07**

నిరుపేద కుటుంబాలకు కడుపునిండా భోజనం చేసే విధంగా సంక్షేమ పథకాలు పేద ప్రజల జీవితాలు వెలుగులు నింపేందుకు పేదవాడు ఆకలి తీర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే మురళి నాయక్ అన్నారు. సోమవారం మహబూబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అనంతారం గ్రామంలో రేషన్ షాపుల ద్వారా ప్రభుత్వం పంపిణీ చేసిన సన్న బియ్యం తో గార్లపాటి శ్రీనివాస్ మంగమ్మ ఇంట్లో ఏర్పాటు చేసిన భోజన కార్యక్రమంలో ఎమ్మెల్యే మురళి నాయక్, డిసిసి అధ్యక్షులు జన్నా రెడ్డి, భరత్ చందర్ రెడ్డి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు కంకర అయ్యప్ప రెడ్డి, గ్రామస్తులతో కలిసి భోజనం చేశారు. తదుపరి ఎమ్మెల్యే మాట్లాడుతూ. ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఉపయోగపడుతుందని, ఉచిత సన్న బియ్యం పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు నాణ్యమైన బియ్యం అందించాలన్నదే ప్రభుత్వ ఆశయమని, పేద ప్రజలు ఆకలితో బాధపడకుండా పోషకాహారాన్ని పొందాలన్నదే ఈ పథక ప్రధాన ఉద్దేశం, సన్న బియ్యం అమలులో ఎలాంటి ఇబ్బందులు లేని విధంగా చర్యలు తీసుకోవాలని, పంపిణీ వ్యవస్థలో ఎలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్ సాయి, మాజీ వార్డ్ కౌన్సిలర్ కోడి శ్రీను, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి జిలుగుల భాస్కర్ యాదవ్, జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ నునావత్ రాజేష్ నాయక్, %చీాఖ×% టౌన్ ప్రెసిడెంట్ చంటి, గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## స్త్రీ టీ హెూటల్ ప్రారంబం

**మిరియాల నాగేశ్వరరావు ఎర్రుపాలెం**

మండలం ఈరోజు అనగా 7 ఏప్రిల్ 2025 ల ఖమ్మం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వెలుగు ఆఫీసర్ ఏపీవో డ్వాక్రా మహిళలకు స్త్రీ టీ హెూటల్ ఎరుపాలెం మండలం ఎండిఓ గారు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించుట జరిగినది ఈ కార్యక్రమంలో ఎండిఓ సురేందర్ గారు ఎంఈఓ మురళీమోహన్ గారు ఐసిడిఎస్ నుండి ఏసీ డిపో గారు కృష్ణ శ్రీ గారు వెలుగు ఏపీఓ గారు డోక్రా మహిళలు ఎర్రుపాలెం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి గారు పూర్ణచంద్రారెడ్డి గారు రాజీవ్ గాంధీ గారు రాస్తారు ఇంచార్జ్ వెంకన్న నర్సయ్య గారు ఎర్రుపాలెం షేక్ ఇస్మాయిల్ గారు కృష్ణారావు గారు ఎండిఓ ఆఫీస్ నుండి వేణు గారు తదితర ఎమ్మార్వో ఎండిఓ సిబ్బంది పాల్గొన్నారు






## విద్యార్థులు ప్రాథమిక దశలోనే ఉన్నత లక్ష్యాలు ఎంచుకోవాలి

**పెద్దవంగర ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు ఏప్రిల్ 07**

మండలంలోని అవుతాపురం గ్రామంలో జడ్పీ ఉన్నత పాఠశాల లో విద్యార్థులు ప్రాథమిక దశలోని ఉన్నత లక్ష్యాలు ఎంచుకోవాలి అని జిల్లా క్వాలిటీ కోఆర్డినేటర్ ఆజాద్, ఎంఈవో బుధారపు శ్రీనివాస్ అన్నారు. పీఎం శ్రీ జెడ్పీ ఉన్నత పాఠశాల అవుతాపురం లో పాఠశాల వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కళాధర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అవుతాపురం పాఠశాల పీఎం శ్రీ కి ఎంపిక కావడం గొప్ప విషయం అన్నారు. ఈ పథకం ద్వారా పాఠశాలకు సకల సౌకర్యాలు లభిస్తాయని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రాథమిక దశలోనే ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని లక్ష్యసాధన కోసం నిరంతరం శ్రమించాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో గెజిటెడ్ హెచ్ఎం లు విజయ్ కుమార్, లీలా శోభారాణి, శేషావల్లి, పాఠశాల ఉపాధ్యాయులు రమేష్ కుమార్, రామ్మోహన్, రవి, శ్రీను, నరసింహారావు, వెంకటేశ్వర్లు, సింహాద్రి, శ్రీనివాస్, మహబూబ్ అలీ, నరసయ్య, సమ్మయ్య, సోమయ్య రామతార తదితరులు పాల్గొన్నారు

# అత్యవసర సేవ 108 సిబ్బంది సౌకర్యానికి ఎయిర్ కూలర్ బహుకరణ



**నర్సింహులపేటనేటిఫోకస్ న్యూస్, ప్రతినిధి కోమిరే యాకయ్య ఏప్రిల్ 7**

మండల కేంద్రంలోని అత్యవసర(108) సేవకుల వసతి గృహానికి సౌకర్యార్థం, సోమవారం రోజున, ఎయిర్ కూలర్ ను బహుకరించిన నర్సింహులపేట జిల్లా పరిషత్ పాఠశాలలో 10వ తరగతి చదువుకున్న 1992-93 బ్యాచ్ కు చెందిన విద్యార్థులు వంగపెల్లి ప్రసాద్,దివిల మహేందర్ రాజు,సంకపెల్లి సురేష్ రెడ్డి,కాలసాని ప్రభాకర్ రెడ్డి,కొల్లావజ్జుల రామచంద్ర మూర్తి,యదల్ల సురేందర్ రెడ్డిలు, ఈ సందర్భంగా గ్రామ మాజీ ఉప సర్పంచ్ కర్ల నాగన్న మాట్లాడుతూ అంబులెన్సు సిబ్బంది వసతి గృహంలో సరైన వసతులు లేవని, అడిగిన వెంటనే నాతో కలిసి చదువుకున్న తోటి మిత్రులు స్పందించి కూలర్ ను అందించడం గర్వంగా ఉందన్నారు. 108 సేవల్లో మా బ్యాచ్ కు చెందిన బండపల్లి రవి ఉండడం అభినందించదగా విషయమని పేర్కొన్నారు. అత్యవసర సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పదవ తరగతి 92-93 బ్యాచ్ దాసరోజు అనంతచారి, ఎరనాగి వెంకన్న,మల్లం రాములు,కల్లెడ మధు తదితరులు పాల్గొన్నారు.

## పల్కపల్లి గ్రామ రైతు వేదిక సమీపంలో గుర్తుతెలియని మగ వ్యక్తి మృతి దేహం లభ్యం

**అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ ఏప్రిల్ 07**

అచ్చంపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని పల్కపల్లి గ్రామ రైతు వేదిక సమీపంలో గుర్తుతెలియని ఒక మగ వ్యక్తి మృతదేహం లభ్యం అచ్చంపేట సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ తెలియజేశారు . ఇట్టి మగ వ్యక్తి వయసు అందాజా 35 నుంచి 45 సంవత్సరాలు గా తెలియుచున్నది. మృతుడి శరీరంపై చుక్క లేదు. నీలం కలర్ జీన్స్ ప్యాంటు ధరించి



ఉన్నాడు కావున ఇట్టి వ్యక్తిని ఎవరైనా గుర్తించినచో అచ్చంపేట సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ 8712657732 8712657733 సంప్రదించగలరు.

# విద్యార్థులు సామాజిక సేవ లో భాగస్వామ్యం అవ్వాలి

**- ప్రిన్సిపాల్ పరిగి రవి**




**అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ ఏప్రిల్ 07**

బల్మూరు మండలం శ్రీ రామ్ నగర్ కాలనీ రైతు వేదికలో సోమవారం రోజున శ్రీ ఉమామహేశ్వరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల కొండనాగుల వారి ఎన్ఎస్ఎస్ సేల్ యూనిట్ వన్ ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం స్పెషల్ క్యాంప్ కార్యక్రమాన్ని ప్రారంభించిన కళాశాల ప్రిన్సిపాల్ పరంగి రవి ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు వివిధ సేవా కార్యక్రమాలను విద్యార్థి దశలోనే సేవ దృక్పథ అలవాటు చేసుకోవాలని ఉత్తమమైనదని అన్నారు. అదేవిధంగా ఏ ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కు డాక్టర్ ఆర్ వెంకటయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సామాజిక స్పృహ అలవాటు చేసుకోవడం వలన ఆత్యున్నతమైన స్థాయికి ఎదుగుతారని తెలియజేశారు.మరియు విద్యార్థి దశతోనే సేవా కార్యక్రమము మరియు ఇతరులను సహాయం చేసే గుణాన్ని అలవాటు చేయాలని మరియు సాయగుణము ఉన్నవారు భవిష్యత్తులో ఉన్నత స్థానంలో ఉంటారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ లూప్ సింగ్ బి జాను బాబా డాక్టర్ కే అశోక్ కుమార్ డాక్టర్ కే కృష్ణ గోపాల్ డాక్టర్ ఈశ్వర్ లాల్ కిరణ్ కుమార్ వెంకటస్వామి గాయత్రి ముంతాజ్ బేగం నాన్ టీచింగ్ సిబ్బంది బి నర్సింలు చాంద్ బి రేణుక ఆంజనేయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగినది

# బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ సభను జయప్రదం చేద్దాం..





### అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

### అచ్చంపేటలో పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం

అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 7

అచ్చంపేట పట్టణంలోని నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఏప్రిల్ 27న వరంగల్ ఎలుకతుర్తి గ్రామంలో నిర్వహించే బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ సభను జయప్రదం చేద్దామని అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ గువ్వల బాలరాజు పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని తన నివాసంలో పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు.నాడు తెలంగాణ కోసం ప్రత్యేక ఉద్యమం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నాయకుడు మన కేసీఆర్ గారు అనీ, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత అన్ని విధాలుగా మన రాష్ట్రాన్ని దేశంలోని అగ్రగామిగా నిలిపారని గుర్తు చేశారు. రాబోయే స్థానిక ఎలక్షన్లో ముఖ్యమంత్రి సొంత గ్రామం నుండి బిఆర్ఎస్ పార్టీ గెలుస్తుందని అక్కడి నుండే గెలుపును ప్రారంభిస్తామని అన్నారు. రాబోయే రోజులలో గ్రామపంచాయతీ నుండి మొదలు పెట్టుకుని జిల్లా స్థాయి వరకు మీరే పాలకులుగా ఉండాలని నా ఆలోచన ఉమామహేశ్వర లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును తీసుకొస్తే ఇప్పటివరకు తట్టెడు మట్టి కూడా తీయని పరిస్థితి కాంగ్రెస్ పార్టీది, స్థానిక ఎమ్మెల్యేది. కార్యకర్తలు ఎవరు కూడా కేసులకు భయపడకండి మీకు అంతా కూడా నేను, బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ధైర్యం కల్పించారు. అదేవిధంగా త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైనికుడిగా పనిచేసి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నర్సింహ గౌడ్, సీనియర్ నాయకులు అమీనొద్దీన్, కేటీ తిరుపతయ్య, అచ్చంపేట పి ఏ సి ఎస్ చైర్మన్ మందా రాజిరెడ్డి, నాయకులు రాంబాబు నాయక్, కరుణాకర్ రావు, నాగరాజు, కొత్త రవీందర్ రావు, సత్తూ భూపాల్ రావు, గణేష్ రావు, రమేష్ రావు, అంతటి శివ, కుత్బుద్దీన్, ఆంకూరి అంజి, రవీందర్ రెడ్డి, చెన్నకేశవులు, మాధవచారి, శంకర్ మాదిగ, గంట్ల సురేష్, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## శ్రీశ్రీశ్రీ అభయ సీతారామ ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద ఘనంగా నిర్వహించిన ఎద్దుల బండ్లు మరియు ట్రాక్టర్ల ఊరేగింపు

నేటి ఫోకస్ న్యూస్ కొడిపల్లి ఏప్రిల్ 7

కౌడిపల్లి మండల కేంద్రంలోని శ్రీ అభయ సీతారామ ఆంజనేయ స్వామి కళ్యాణం అనంతరం మరుసటి రోజు అనగా సోమవారం రోజు సాయంత్రం సమయంలో ఎద్దుల బండ్లు మరియు ట్రాక్టర్లు అందంగా ముస్తాబై ఆలయం చుట్టూ కనులవిందు కలిగిస్తూ మనసు మైమర్చిపోయేలా శ్రీ అభయ సీతారామ ఆంజనేయ స్వామి వారి చుట్టూ తిప్పడంతో భక్తులు మంత్రముగ్ధులై పోయారు, ఆలయ పూజారి పనిందర్ శర్మతో పాటు ఆలయ కమిటీ సభ్యులు %ణతీ%. పురుషోత్తం, కౌడా శ్రీనివాస్ గుప్తా, దుర్గయ్య , చెట్టయ్య, వడ్ల దశరథ్, పెంచలయ్య, %ణతీ%. సత్యం, జగన్ చంద్రం, కరోబార్ ఎల్లం,మోతిలాల్ గౌడ్,తదితరులు వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి ఈ వేడుకను చూసి తరించారు.



## పద్మశాలి సంఘం ఎన్నికల్లో మసురం రవీందర్ ఘన విజయం

కొడకండ్ల(నేటి ఫోకస్ న్యూస్)ఏప్రిల్ 07

మండల కేంద్రంలో ఆదివారం పద్మశాలి సంఘం ఎన్నికలు జరగగా పసునూరి నవీన్ పై మసురం రవీందర్ ఘనవిజయం సాధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నా గెలుపునకు సహకరించిన పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి, ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి కి, మండల అధ్యక్షులు ధారావత్ సురేష్ నాయక్ లకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు సంఘ సభ్యులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపు తున్నామని తెలిపారు. అంతేకాకుండా త్వరలోనే ఎమ్మెల్యే ఇన్చార్జిల సహకారంతో కొడకండ్ల మండల కేంద్రంలో టెక్స్టైల్ పార్క్ పనులను మొదలు పెడతామని, సంఘ అభివృద్ధి కొరకు కృషి చేస్తానని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే యశస్విని, ఝాన్సీ రెడ్డిలు మసురం రవీందర్ ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం సభ్యులు పసునూరి మధుసూదన్, వనం మోహన్, మసురం రవీందర్, మసురం మనోహర్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# మన ఊరు మన పాఠశాలను మనమే బాగు చేసుకోవాలి

### మినరల్ వాటర్ ప్లాంట్ విద్యాభివృద్ధికి దాతలు సహకరించాలి

### ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



పెద్దవంగర ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు ఏప్రిల్ 07

మన ఊరు మన పాఠశాలను మనమే బాగు చేసుకోవాలి విద్యాభివృద్ధికి దాతలు సహకరించాలని, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని చిట్యాల గ్రామంలో దాత రావుల వెంకట రంగారెడ్డి రూ. 50 వేల ఖర్చు తో ప్రాథమిక పాఠశాల విద్యార్థుల తాగునీటి కోసం మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. మన ఊరు, మన పాఠశాలను మనమే బాగు చేసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వ హయాంలో విద్యావ్యవస్థను పాలకులు నిర్వీర్యం చేశారని విమర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులచే ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో తొర్రూరు ఏఎంసీ చైర్మన్ తిరుపతి రెడ్డి, ఎంపీడీవో వేణుమాధవ్, ఎంఈవో బుధారపు శ్రీనివాస్, చిట్యాల కాంప్లెక్స్ హెచ్ఎం అర్రోజు విజయ్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యాకయ్య, ఉపాధ్యాయులు నరేష్, వెంకటేశ్వర్లు, రాజేందర్, హరి సింగ్ తదితరులు పాల్గొన్నారు